
# రాజీ అక్క



పి. బాలసుందరం

స్వరూప రాత్రి పడుకునేముందు "మమకారాలు ఎక్కడికి పోతాయి? పెదనాన్నగారి సంవత్సరీకాలకైనా వెళ్ళండి. పోయినప్పుడు ఎలాగూ వెళ్ళలేదు" అని ప్రోత్సహించడంతో ఆ ఊరు వెళ్ళాలనే ఆలోచన నాలో చిగురు తొడిగింది. దాంతో రాత్రి బస్సుకు బయలుదేరాను దూబచర్ల.

నవ నాగరికత, సంస్కృతులకు దూరంగా ఏజన్సీలో ఒక గ్రామం. చుట్టూ కొండలు, చిట్టి అడవులు. శీతాకాలం కావడంతో కిటికీ ప్రక్కన కూచున్న నాకు చల్లని గాలి సోకుతోంది. తనువు, మనసు ఎక్కడికో తేలిపోతున్నాయి. సుమారు 35 సంవత్సరాల తర్వాత ఆ ఊరు వెళ్తున్నాను. బ్రతుకు ప్రయాణంలో ఎన్నో మజిలీలు, అనుభవాలు, అవమానాలు- అన్నింటిని భరించి ఈనాడు ఈ స్థితిలో కరుడుకట్టిన హృదయంతో బ్రతుకు సాగుతోంది.

నాకు పది సంవత్సరాల వయసున్నప్పుడు సుభద్ర పెళ్ళికి వచ్చిన రాజీ అక్క దాదాపు అనాథగా తిరుగుతున్న నన్ను అమ్మ దగ్గరికి తీసుకొనివచ్చి "పిన్నీ! వీడు నా దగ్గర వుంటాడు. నేను తీసుకెళ్తున్నాను" అన్నప్పుడు అమ్మ మౌనంగానే చెమర్చిన కళ్ళను కనురెప్పలు వాల్చి తన అంగీకారం తెలిపింది. అమ్మ కళ్ళు ఎందుకు చెమర్చాయో నాకు అప్పుడు అర్థం కాలేదు. ఇప్పుడు అర్థంకాలేదు.

ఆరోజు రాత్రికే రాజీ అక్కతో ప్రయాణం. ఉన్న ఒక్క నిక్కరు, రెండు చొక్కాలు సంచిలో పెట్టుకొని బ్రతుకు తెరువు కోసం పుట్టిన ఊరు వదలిపెట్టాను. అదే నా జీవితంలో తొలి ప్రయాణం. తర్వాత ప్రతిరోజూ జీవనం సాగడానికి ప్రయాణాలు, మజిలీలు తప్పనిసరి అయిపోయాయి.

తెలతెలవారుతుండగా గుర్రాలవాగు స్టాప్ దగ్గర దిగాం. బస్సు వెళ్ళిపోయింది. చలివేస్తోంది. వేసుకొన్న చొక్కా రెండు అంచుల్ని దగ్గరికి చేర్చి పట్టుకొని సంచి భుజాన తగిలించుకొని అక్క వెనుక అడుగులేసుకుంటూ నడుస్తున్నాను. కాసేపటికి అక్క వెనక్కి తిరిగి చూసి మెడలో గొలుసుకి వున్న పిన్నీసు తీసి చొక్కాకు పెట్టి నన్ను దగ్గరకు లాగుకొని ఎత్తుకొని వాగు దాటించింది. పచ్చిక బయల్లో నడుస్తుంటే, రాత్రి కురిసిన మంచు పాదాలకు తగిలి చల్లగా ఎంతో హాయిగా అదోలా వుంది.

"గుర్రాలవాగు, దిగండి బాబూ" అన్న కండక్టరు అరుపుకి గబుక్కున మెలకువ వచ్చి గబగబా దిగాను. పాత జ్ఞాపకాలు తల్చుకొంటూ వాగుదాటి పక్కనే వున్న టీ కొట్టుకు వెళ్ళాను. దాన్ని "విమానం రంగడు టీ దుకాణం" అనేవారు నా చిన్నప్పుడు. ఇంట్లో అలిగి పట్టణం వెళ్ళి విమానాశ్రయంలో స్వీపర్ ఉద్యోగం కొన్నాళ్ళు చేసి, ఇష్టంలేక తిరిగి ఊరు వచ్చేసాడు. మా వూళ్ళో మొదట విమానం చూసింది వాడే! అప్పటినుంచి ఆ విమానాల గురించి కథలు కథలుగా చెప్పేవాడు. అందుకని వాడిని విమానం రంగడు అని పిలిచేవాళ్ళం! ఆ రంగడిప్పుడు పండుముసలి అయిపోయాడు. గుర్తుపట్టలేకపోయాడు, 'నేను ఫలానా' అని చెప్పేదాకా! నా ఒళ్ళంతా చేతులతో తడిమితడిమి తృప్తిపడ్డాడు. 'చలిగా వుంది. వేడివేడిగా కాఫీ ఇవ్వా'లని రెండు తాటాకులు ఎక్కువ పెట్టి కాఫీ కాచి ఇచ్చాడు. కాఫీ అంతా పొగవాసన. అయినా ప్రేమ, ఆప్యాయత కలిసి వుండేమో ఎంత తియ్యగా వుందో! కాఫీ తాగి ఇంటి వైపు నడుచుకొంటూ వచ్చాను.

ఇంటిముందు చిన్నపిల్లలు హాయిగా ఆడుకొంటున్నారు. 'చావుకూడా పెళ్ళిలాంటిదే అంటే ఇదేనేమో' అనుకున్నాను. సంశయంగా ఇంట్లో అడుగుపెట్టాను. అప్పటికే కర్మకాండ మొదలుపెట్టారు. బ్రాహ్మలు

## పెళ్ళిమాట దేవుడెరుగు!



సినిమా కెరీర్‌కు వైకుంఠపాళీకి బాగా దగ్గిర పోలిక. పడదోసే పాములే కాదు ఎగదోసే నిచ్చెనలూ ఉంటాయన్న ఆశాభావంతోనే ఈరంగంలో ప్రవేశించిన వారందరూ ముందుకు సాగుతుంటారు. ఇక్కడ పాములు, నిచ్చెనలు అంటే ఇండస్ట్రీలోని మనుషులే కాకపోవచ్చు. కేవలం కెరీర్‌లో సాధించే విజయాలో, వైఫల్యాలో నిచ్చెనలుగానో, పాములుగానో మారుతుంటాయి. తారల తలరాతలను మారుస్తుంటాయి. చాలా సంవత్సరాల పాటు హిందీసినిమారంగంలో పోరాటం నలుపుతున్న సోనాలిబింద్రేను నిన్నటివరకు గమనించినవారు, పట్టించుకున్నవారు పెద్దగా లేరు. సోనాలి నటించిన 'సర్ఫరోష్', 'హమ్ సాథ్ సాథ్ హై' సినిమాలు రెండు గత సంవత్సరం హిట్ చిత్రాలయ్యాయి. దాంతో ఈ అందాల తారకు ఆత్మవిశ్వాసం పెరిగింది. అలాగే ఆమెకు సినిమా ఆఫర్లుకూడా పెరిగాయి. "నిజంగా ఒక్కొక్కసారి అందం శాపం కూడా అవుతుంది. అందం మాట వచ్చేసరికి 'సెక్స్ సింబల్' లక్షణాలే వెదుకుతారు. చక్కటి అవకాశం వస్తే నటిగా కూడా రాణించగలరు అన్న ఆలోచనే జనాలకు రాదు" అని చెప్పే సోనాలి, భవిష్యత్తులో తన కెరీర్ గురించి పెద్దగా ప్లాన్‌లు వేసుకోవడం లేదట. హిట్ అయిన నా రెండు చిత్రాలు నటిగా నేనేంటో నలుగురికి తెలిశాయి. ఇక మంచి అవకాశాలు వస్తాయనే అనుకుంటాను. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాను అని ప్రామిస్ చేస్తున్నట్టు చెప్పే సోనాలిని ఎలాంటి వాడిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నారు అని ప్రశ్నిస్తే 'దేవుడికే తెలును... కాలం చూసుకుంటుంది' అన్న మాటల్ని నవ్వుతూ చెప్పేస్తుంది. •

> నన్ను చూసి గొల్లుమంటుంది అనుకున్న అక్క చాలా గంభీరంగా, నిండునదిలా వుండడం చూసి నాకు చాలా ఆశ్చర్యం వేసింది. కానీ అక్క మెడ దగ్గరగా వున్న నా చెవులకు మాత్రం ఎవరికీ వినిపించని హృదయ విదారకమైన భయంకర వేదన వినిపిస్తోంది. తల పైకెత్తి చూసాను. అక్క కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వున్నాయి. ఆ కళ్ళనిండా నీళ్ళు. నాకు ఊహ తెలిసి అక్క కళ్ళలో నీళ్ళు చూడటం ఇదే మొదటిసారి. ఎన్నో సమస్యలను గంభీరంగా ఎదుర్కొన్న అక్క ఎందుకు ఇలా అయిందో అర్థంకాలేదు.

మంత్రాలు చదువుతున్నారు. కర్మ చేస్తున్న అన్న కనిపించాడు. ఎలా పలకరించాలో, ఏమని పలకరించాలో అర్థంకాలేదు. "వచ్చావా నాన్నా! పద లోపలికి" అంటూ అన్నయ్యే పలకరించాడు. అచేతనంగా లోపలికి అడుగుపెట్టాను. ఎదురుగుండా చెల్లెలు లక్ష్మి "ఎన్నాళ్ళయిందిరా అన్నయ్యా నిన్ను చూసి!" అంటూ బావురుమంటూ చేతులు పట్టుకొని ఏడుస్తోంది. ఏంచేయాలో నాకు తెలీడంలేదు. ఎంతో ఉక్కిరిబిక్కిరిగా, ఊపిరి ఆడనట్లు అయిపోతోంది. నేను ఒకళ్ళను ఓదార్చగలనా అన్పించింది. కొద్దిసేపు అలాగే నిలబడిపోయాను అచేతనంగా. చెల్లెలు తేరుకొంది. "పెద్దమ్మ ఎక్కడ?" అడిగాను. చివరి గదిలో వుందన్నారు. అక్కడికి వెళ్ళాను. అక్కడ వున్న ఆడవాళ్ళు "బాబూ ఆ జీలకర్ర గింజలు నోట్లో వేసుకొని ఆ దీపాన్ని చూసి పెద్దమ్మగారిని చూడండి" అన్నారు. నాకు పట్టరాని కోపం, అసహ్యం కలిగాయి, ఈ వెధవ బూర్జువా భావాలు, ఆచారాల మీద. మేము చిన్నప్పుడు పెద్ద పరీక్షలు రాయడానికి వెళ్ళేటప్పుడు 'శుభం' అని పెద్దమ్మ మాకు ఎదురువచ్చేది. ఇప్పుడు ఏమిటీ అర్థంలేని మూర్ఖత్వం!

ఈలోపల పెద్దమ్మ నన్ను చూసింది. "నాయనా! ఇక మీ పెదనాన్న లేరురా" అంటూ గొల్లుమని ఏడ్చింది. చిన్నప్పుడు మాకు ఏదైనా బాధ కలిగితే పెద్దమ్మ ఒడిలోకి చేరి ఏడ్చేవాళ్ళం. మమ్మల్ని ఓదార్చే పెద్దమ్మను నేను ఓదార్చడం ఏమిటి? పసిబిడ్డలా ఏడుస్తున్న పెద్దమ్మను ఎలా ఓదార్చాలో తెలియడంలేదు. మన సంతా అదోలా అయిపోయింది. అల్లకల్లోలంగా వుంది. నెమ్మదిగా ఆ గది నుండి బయటికి వచ్చాను. ఎదురుగుండా నడవలో నన్ను పెంచి పెద్ద చేసిన రాజీ అక్క- మడిబట్టలలో. ముట్టుకోవచ్చో లేదో, దగ్గరకు వెళ్ళవచ్చో లేదోనని తటపటాయిస్తున్న నన్ను 'రా' అంటూ రాజీ అక్క చేతులు చాచింది. అంతే! గాలికి విసిరేసిన ఆకులా పరుగున వెళ్ళి రాజీ అక్క చేతులలో వాలిపోయాను. నా తలను తన మెడకు దగ్గరగా హత్తు కొంది. తలనిమురుతోంది. సుడులు తిరుగుతూ వరద గోదావరిలా పరవళ్ళు తొక్కుతున్న కన్నీళ్ళను నా కనురెప్పలు ఆపలేకపోయాయి. ధారాపాతంగా కళ్ళు వర్షిస్తున్నాయి. బాధలో వున్న వాళ్ళను బాహువుల్లోకి తీసుకొని ఓదార్చే స్థైర్యం రాజీ అక్క ఒక్కత్తికే వుంది అన్పించింది.

నన్ను చూసి గొల్లుమంటుంది అనుకున్న అక్క చాలా గంభీరంగా, నిండునదిలా వుండడం చూసి నాకు చాలా ఆశ్చర్యం వేసింది. కానీ అక్క మెడ దగ్గరగా వున్న నా చెవులకు మాత్రం ఎవరికీ వినిపించని హృదయ విదారకమైన భయంకర వేదన వినిపిస్తోంది. తల పైకెత్తి చూసాను. అక్క కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వున్నాయి. ఆ కళ్ళనిండా నీళ్ళు. నాకు ఊహ తెలిసి అక్క కళ్ళలో నీళ్ళు చూడటం ఇదే మొదటిసారి. ఎన్నో సమస్యలను గంభీరంగా ఎదుర్కొన్న అక్క ఎందుకు ఇలా అయిందో అర్థంకాలేదు. కాసేపటికి నా భుజం తట్టింది. లేచి దూరంగా జరిగాను. "వీడికి కాఫీ ఇవ్వండిరా!" అంటూ మళ్ళీ స్నానానికి వెళ్ళి కొత్త మడిబట్టలు కట్టుకొని వంటింట్లోకి వెళ్ళింది.

స్నానం, కాఫీ ముగించుకొని కర్మకాండలు జరుగుతున్న చోట కూర్చున్నా. అన్నీ యధావిధిగా జరిగిపోయాయి. పిండాలను నీటిలో కలపడానికి వెళ్తున్న అన్నయ్యతోపాటు నేనూ బయలుదేరాను. చాకలికుంట చెరువులో పిండాలను నీటిలో వేసి దణ్ణం పెట్టిన అన్నయ్య "అయిపోయిందిరా, ఈ ఊరికీ మనకూ రుణం తీరిపోయింది" అంటూ బాధపడ్డాడు.

భోజనాలయ్యాయి. ఆశీర్వచనానికి అన్నయ్యలు వరుసగా కూర్చున్నారు. దూరంగా భోషాణం పెట్టమీద నేను, మిగతావాళ్ళు, పిల్లలు, పెద్దమ్మ వున్నాం. గది అంతా నిండిపోయింది. బ్రాహ్మల మంత్రోచ్చారణ మొదలైంది. ఇంతలో అక్క దూరంగా కూర్చున్న నన్ను చూసి "ఆశీర్వచనానికి నువ్వు కూర్చోమ్మా" అంది. బ్రాహ్మణులకు సందేహం. "వీడు కన్నకొడుకుతో సమానంగా ఆయనకు సేవ చేసాడు. ఆశీర్వదించడానికి సందేహమెందుకు? కానివ్వండి" అంది. అక్క మాటలకు ఎదురుచెప్పే ధైర్యం ఆ ఇంట్లో ఎవరికీ లేదు. వేదమంత్రాలు సుస్వరంతో గంభీరంగా మిన్నంటుతున్నా యి. అన్నయ్యలతో కూర్చొని ఆశీర్వచనం పొందుతున్న నాకు గుండెల్లోంచి ఏడుపు తన్నుకొని వస్తోంది. దూరంగా గుమ్మం దగ్గర కొంగు కప్పుకొని వున్న రాజీ అక్క అభ్యుదయ మానవతా భావాలుగల మహోన్నత మూర్తిలాగా, మానస సరోవరంలోని స్వచ్ఛమైన సౌగంధిక పుష్పంలాగా కన్పించింది.

తంతు అంతా పూర్తయింది. ఆరోజే నా తిరుగు ప్రయాణం. "నాయనా! అప్పుడప్పుడు జాబు అయినా వ్రాయరా!" అన్నారు అందరూ. గుమ్మం దాటి బయట అడుగుపెట్టాను. బీటలు వారి, రాళ్ళు పడిపోతున్న, ఒకనాడు నా నిద్రకు ఆశ్రయం ఇచ్చిన అరుగు కనిపించింది. "నువ్వూ వెళ్ళిపోతున్నావా? నేనెవరికి కావాలి?" అంటూ కన్నీరు పెట్టుకొన్నట్లు అనిపించింది.

పెద్దమ్మ "ఉంటాను నాయనా!" అంటూ నిలబడిపోయింది. అక్క మాత్రం గుర్రాల వాగు వరకు వచ్చి బస్సు ఎక్కించింది. ఒకనాడు అక్కతో కలిసి ఈ ఊరు వచ్చిన నేను ఈనాడు అక్క సాగనంపడంతో ఈ ఊరు విడిచిపెట్టాను. క్రమక్రమంగా అక్క దూరమైపోతోంది. కన్నీరు చూపుకు అడ్డం తగులుతోంది. ●

---

**చర్చ**

## వాళ్లది 'కవిగానం' కాదు!

# కవన హననం

"కవిత్వానికి కాలం చెల్లిపోతున్న తరుణంలో కవిత్వానికి ముఖ్యంగా తెలుగు కవిత్వానికి ప్రాణం పోయాలని చేసే ప్రతి ప్రయత్నమూ ఆహ్వానించదగ్గదే"నన్నారు వారంవారం 'భిన్న స్వరం' వినిపించే ఎం.ఇ.వి. ప్రసాదరెడ్డి. "అల్పదృష్టి/స్వల్పదృష్టి" ఎవరిదో ఇప్పుడు తేలాలి? కవిత్వం ప్రాణం తీసి, దానిని మృతప్రాయం చేసి, దాని పేరు చెప్పి 'ఇహలోక' ప్రయోజనాలు లెక్క కు మిక్కిలిగా పొందుతున్న ముఠా కవులు, కెరీర్ కవులు, లౌక్యం తెలిసిన కవులు 'కవిగానం' పేరిట చేసిన ప్రయత్నం కవిత్వానికి ప్రాణం పోయాలని చేసిన ప్రయత్నంగా ఆయనకు కని పించిందంటేనే ఆయన ఎవరో, ఎక్కడి వారో మనం ఇట్టే గ్రహించవచ్చు. వాస్తవం ఏమిటో ఆయనకు తెలియక కాదు. కవిగానాన్ని ప్రతి ఘటించిన వారే నిజానికి కవిత్వానికి ప్రాణప్రతిష్ఠ చేయగలరని ఆయనకు తెలుసు, కాని ఆ మాట మనకు చెప్పకుండా వారిది 'గుర్తింపు దిగులు' అంటారు. అల్ప/స్వల్పదృష్టి అంటూ అబద్ధాలు ఆడతారు.

"కవితా ఉద్యమ వాహిని బలంగా వుంటే అనంతరం ఎన్ని పిల్లకాలువలైనా పుట్టుకురావచ్చు" నన్నారు! 'వాహిని'ని బలంగా లేకుండా చేసిన వాళ్లనే, ప్రధాన స్రవంతి 'కవిత'ను ఖూనీ చేసిన వాళ్లనే, పిల్లకాలువల దారులను మూసిన వాళ్లనే కవిత్వం ప్రాణప్రదాతలని నమ్మబలకడం దారుణం. ఉద్యమ బీజాలను ఎండగడుతున్నది 'మాధ్యమం' నిర్వాహకులు, దాని ఆరాధ్యదైవాలే తప్ప 'లొంగనితరం' కవులు కాదనే వాస్తవాన్ని ఈసరికే ఆయన గుర్తెరగకపోతే ఇకనైనా గుర్తిస్తే అటు రచయితగా ఆయనకు, ఇటు కవితాలోకానికి మేలు జరుగుతుంది.

"పీఠాధిపతులు, మహా ముఠాలు వంటి పదాలు దొర్లడం దురదృష్టకరం" అన్నారు ప్రసాదరెడ్డి గారు.

సకల ముఠాలు సంగమించి మహాముఠా ఆరోజు అక్కడ రూపుదిద్దుకోవడం, పీఠాధిపతుల మధ్య అప్పటిదాకా వున్న దూరాలు తొలగి సయోధ్య కుదరడం వల్లే 'మాధ్యమం' మధ్యేమార్గంగా ఏర్పడిందనే పచ్చినిజం ఆయన దృష్టికి రాకపోవడం నిజంగానే దురదృష్టకరం. కవిత్వానికి జవజీవాలివ్వగల కొత్తతరం 'నిషాద'కవులకు వ్యతిరేకంగా క్షీణకవిత్వానికి ప్రతినిధులుగా వున్న పాతతరం కవులు, తాకట్టు కవులు, అమ్మకపు కవులు, అంగడి కవులు, సర్కస్ కవులు- ఇంకా నానాజాతి/ముఠా కవుల పక్షాన నిలబడ్డ ప్రసాదరెడ్డిగారు స్వయానా కవితా 'వ్యాపార' రహస్యాలనెరిగిన వారని ఎవరైనా పలవరిస్తే అది అతిశయోక్తి కాజాలదు.

– చంద్రశేఖర్, హైదరాబాద్